PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA
approved by Govt of INDIA, TELANGANA
OUR SERVICES
* NEWS PAPER * NEWS CHANNEL * DK GRAPHICS
* DK ADS & PROMOTIONS * DK PRINTERS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details: 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 34 మంగళవారం, సెప్టెంబర్ 01 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

### మాట ఇచ్చి నిలబెట్టుకున్నా వెలిగొండ

# బంగారు కొండ అవుతుంది

- వెలిగొండ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు
- నిమ్మల రామానాయుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్న సీఎం



**మార్కాపురం జిల్లా** :వెలిగొండ బంగారు కొండ అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్నామని, ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పారు. కృష్ణమ్మ తెచ్చామని, కరవును తరిమి కొడుతున్నామని తెలిపారు. '30 ఏళ్లకు మునుపు చంద్రబాబు అనే నేను 1996 మార్చిన భూమిపూజ చేశా, 30 సంవత్సరాల తర్వాత మొదటి దశ ప్రారంభించి జాతికి అంకితం చేశానని స్పష్టం చేశారు. వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలి దశను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. 2019లో గొడ్డలి పార్టీ రాకతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. 2024లో వెలిగొండకు పట్టిన గ్రహణం వీడిందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం 2.77 శాతమే పనులు చేశారన్నారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొర చెల్లింపులతో మోసం చేశారని మండిపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు డ్రామాలాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలతో కరవు రైతుల జీవితాలతో ఆడుకున్నవారిని ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, తాను కలిసి రాష్ట్ర పునర్నిర్మాణంపై మాట ఇచ్చామని చంద్రబాబు గుర్తు చేశారు. తమపై విశ్వాసం ఉంచి ఎన్నికల్లో తిరుగులేని ఆధిక్యమిచ్చారని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఏపీకి అన్నీ ప్రయోజనాలేనని తెలిపారు. మోదీ సహాయం మిత్రుడు పవన్ సహకారంతో ముందుకెళ్తున్నామన్నారు. కరవుతో పోరాడిన రైతన్నకు కృష్ణా జలాలతో స్వాగతం పలికామని చంద్రబాబు వెల్లడించారు.'వాన కోసం ఆకాశం వైపు చూసిన రైతుల బాధలు చూశాం. బోరు వేస్తే నీళ్లు పడక అప్పుల్లో కూరుకుపోయిన కుటుంబాలను చూశాం. పనులు దొరక్క ఊరు విడిచి వెళ్లిన కూలీలనూ చూశాం. ఇక ఆ పరిస్థితులు ఉండవు ఫ్లోరైడ్ అనే పదం మరచిపోతాం. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన ప్రజలకు పాదాభివందనం చేస్తున్నా. కరవుపై గెలవాలన్న సంకల్పంతో ముందడుగు వేశాం. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టానికి ముగింపు. కరవు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్రని' చంద్రబాబు వ్యాఖ్యానించారు."నాడు చేసిన సంకల్పం నేడు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. నాడు వేసిన పునాదిరాయి నేడు కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ఇది భగీరథ ప్రయత్నం కొండలు వస్తే తొలచి ముందుకెళ్లాం. ఎదురైన ప్రతి సవాల్‌ను అధిగమించి ముందుకెళ్లాం. వెలిగొండ కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. నిమ్మల రామానాయుడిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. నిర్వాసితులు కూడా సంతోషంగా ఉండాలనేది నా ఆకాంక్ష. ఆర్థికంగా కష్టాలున్నా ఎక్కడా వెనుకడుగు వేయలేదు.చేతగాకపోతే తప్పు లేదు చేశామని మోసం చేస్తేనే పెద్ద తప్పు. ఫేక్ మాటలు చెప్పేవారిని నిలదీయకపోతే అవే వాస్తవాలు అనుకుంటారు. ఆవేదనతో చెబుతున్నా ఫేక్ మాటలను సమర్థంగా తిప్పికొట్టాలి."

## కిర్గిస్థాన్‌లో మోదీ పర్యటన- మహాత్మ గాంధీకి ఘన నివాళి



**కిర్గిస్థాన్ :** కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఆ దేశ రాజధాని బిష్కెక్ నగరంలో ఉన్న మహాత్మ గాంధీ స్మారకాన్ని సందర్శించారు. భారత జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిష్కెక్ నగరం లోని ప్రవాస భారతీయులు, వివిధ వర్గాల ప్రజలతో మోదీ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వారు మోదీకి 'మనస్: కిర్గిజ్ వీరగాథా కావ్యం' అనే పుస్తకాన్ని బహూకరి ంచారు. కాగా, 2015లో కిర్గిస్థాన్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీయే ఈ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మళ్లీ దాదాపు 11 ఏళ్ల తర్వాత అదే గాంధీ స్మారకాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. కాగా, షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశ ంలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కిర్గిస్థాన్‌కు వెళ్లారు.మోదీని ఎవరెవరు కలిశారంటే?ప్రధాని మోదీని కలిసిన వారిలో భారతీయ, కిర్గిస్థాన్ సాంస్కృతిక, యోగా వర్గాల ప్రతినిధులు ఉన్నారు. కిర్గిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న పైలాన్ ట్రేడర్స్ డైరెక్టర్ ఆదిత్య భూషణ్ మిత్ర, కిర్గిస్థాన్ యోగా ఫెడరేషన్ అధ్యక్షుడు డానిల్ రైకోవ్, కిర్గిస్థాన్ 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' వ్యవస్థాపకురాలు డాక్టర్ జిల్డిజ్ కువాటోవా తదితరులు మోదీతో భేటీ అయ్యారు. యోగాను మోదీ ప్రోత్సహిస్తున్నారని వీరు కొనియాడారు.

### రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి

# అభివృద్ధి చేస్తున్నాం




**హైదరాబాద్** :విద్య, ఉపాధి అవకాశాలకు హైదరాబాద్ ఆశ్రయమిచ్చిందని, అన్ని పరిశ్రమలు హైదరాబాద్‌కు వచ్చినందునే అభివృద్ధి చెందుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని, రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.అంబర్‌పేట-మూసారా ంబాగ్ మధ్య మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం అంబర్‌పేటలోని స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరం గసభలో ఆయన మాట్లాడారు. ఈ 400 మీటర్ల పొడవైన హైలెవల్ బ్రిడ్జీని రూ.52 కోట్ల నిధులతో నిర్మించారు. ఈ వంతెన ప్రారంభం కావడంతో చాదర్‌ఘాట్ వంతెనపై ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి.డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? : తెలంగాణ రైజింగ్ విజన్-2047 పాలసీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. మూసీ వరదల్లో కొట్టుకుపోయినా ఏ ప్రభుత్వం సహాయం చేయలేదని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు వంతెన నిర్మించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన వచ్చిన రెండేళ్లలోనే బ్రిడ్జి నిర్మించి ప్రారంభించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో అంబర్‌పేట్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కట్టించారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టలేదని, ఇళ్లు కట్టినా పేదలకు ఇవ్వలేదని దళారులకు ఇచ్చారని ఆరోపించారు.

### భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లు

# స్వాధీనం

**హైదరాబాద్,** నగరంలోని తార్నాక ప్రాంతంలో నిర్వహించిన దాడుల్లో భారీగా డిఫెన్స్ మద్యం బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం స్వాధీన పరుచుకుంది. మొత్తం 67 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని వివరించింది. తార్నాకలో ఓ వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నట్లు.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంకు సమాచారం అందింది.దీంతో ఆ ఇంటిపై దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఆ ఇంటి యజమాని వద్ద తొలుత పది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుంది. అనంతరం ఆ ఇంట్లో సోదాలు చేపట్టింది. ఈ సందర్భంగా మరో 57 బాటిళ్లను గుర్తించింది. వాటిని కూడా స్వాధీనం చేసుకుంది.పట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న వ్యక్తి.. మాజీ సైనికుడి కుమారుడు ఆర్. మాధవన్‌గా గుర్తించామని పేట్టుబడిన బాటిళ్లు కర్ణాటక, హర్యానా రాష్ట్రాలకు చెందినవని స్పష్టం చేసింది. ఈ మద్యం ఎర్కొంది. అతడిని సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అప్పగించామని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం వివరించింది.

### వివాదం లేకుండా రైతుకు

# భూమిని అప్పగించాలనేదే మా లక్ష్యం



**హైదరాబాద్** :తాము అధికారంలోకి వచ్చాక భూ తగాదాలు అన్నీ పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని, భూ భారతి తెచ్చామని వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.4.6 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇనుగుర్తి, దంతాలపల్లి, సీరోలులో తహసీల్దార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సీతక్క, వేం నరేందర్ రెడ్డి, బలరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.లేనిపోని విమర్శలు చేస్తున్నారు : తుంగతుర్తి, కేసముద్రంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేటప్పుడు కులం, మతం, పార్టీ ఏమీ అడగమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామంలో ఓట్లే అడగమని తేల్చి చెప్పారు. అబద్ధాలరావు తమపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. తలకిందులుగా తపస్సు చేసినా ప్రజలు బీఆర్?ఎస్? నేతలను నమ్మరన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం : వివాదం లేకుండా రైతుకు భూమిని అప్పగించాలనేదే తమ లక్ష్యమన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి, 125 ఏళ్లుగా తెలంగాణలో భూ సర్వే జరగలేదని తెలిపారు. ఎక్కడ కమీషన్లు వస్తాయో అక్కడే పదేళ్ల పాటు పని చేశారని ఆరోపించారు. సున్నా వడ్డీకి ఎంత మొత్తం ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, నిరుద్యోగ యువతకు అండగా ఉన్నామని, ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవాడి గుమ్మం వరకు చేరుస్తున్నామని, పదేళ్లు మీరేం చేశారో? వెయ్యి రోజుల్లో తాము ఏం చేశామో? ప్రజలే చెబుతారని పేర్కొన్నారు."మహబూబాబాద్‌లో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. పరిపాలన అంటే ఇలా ఉండాలని జనం అనుకుంటున్నారు. పేదోడి కష్టం తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ ఎన్నిక వచ్చినా ప్రజాప్రభుత్వాన్నే గెలిపిస్తున్నారు. పేదవాడికి అండగా ఉన్నాం కనుకే ప్రతి ఎన్నికలోనూ గెలిపిస్తున్నారు. ఎవరో గగ్గోలు పెడితే మేం పనిచేస్తున్నామని అనుకుంటే అది వారి భ్రమ"

### ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం

# మేల్కొంటుంది



**హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శిం చారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయి ంచి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

### గద్వాల రైల్వే శతాబ్ది ఉత్సవాలు

# జరుపుకుందాం



**గద్వాల:**గద్వాల రైల్వే స్టేషన్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గద్వాల రైల్వేస్టేషన్ పనులు పూర్తి చేసి శతాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.రూ.43 కోట్లతో చేపట్టిన గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణలో 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.43 కోట్లతో గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, రెండు లిఫ్టులు, క్యాంటీన్, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గద్వాల ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు

### ఏ ప్రభుత్వమైనా టైటిల్ మారింది తప్ప..

# దోపిడీ విధానాలు మారలేదు



**సిద్ధిపేట, ఆగస్టు 31:** భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు.403 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ప్లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి
- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సూచన



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ప్రజలకు ఇబ్బంది కలుగకుండా మతసామరస్యాన్ని పాటించి శాంతియుతంగా జయప్రదంగా జరిగే విధంగా చూడాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం స్థానిక చుంచుపల్లిలోని సోమవారం సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ లౌకికవాదిగా తాను అన్ని మతాలను మత సంస్కృతులను గౌరవిస్తానని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో చందాల దందాలను బలవంతపు వసూళ్లను చేయకుండా ప్రేమతో గౌరవంతో ఇచ్చిన విరాళాన్ని స్వీకరించాలన్నారు. ఒక వీధిలో ఒకే విగ్ర హాన్ని నెలకొల్పి ఆ వీధిలో వాహనదారులకు మార్గాన్ని తప్పకుండా చూపించాలన్నారు. అంతేగాని ఒక వీధిలో మూడు నాలుగు విగ్రహాలు పెట్టి ఆ మార్గాన్ని మూసి వెయ్యరాదన్నారు. రహదారి కూడళ్లలో(జంక్షన్స్) ఎట్టి పరిస్థితిలోనూ విగ్రహాలను నెలకొల్ప రాదని సూచించారు. దయచేసి డీజే సౌండ్ సిస్టంను మండపాల వద్ద నిషేధించాలన్నారు. ఎందుకంటే బలహీనమైన ఆరోగ్యం గలవారు ఈ పెద్ద సౌండ్ పొల్యూషన్ తో గుండె ఆగి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మామూలు సౌండ్ తో ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేశుని మండపాల వద్ద పవిత్రమైన ఆత్మీయమైన భక్తి ప్రపత్తులతో కూడిన వాతావరణాన్ని కలిగించాలన్నారు. అంతేగానీ ఉద్రిక్త గొడవలతో కూడిన వాతావరణం గాని నివారించాలని సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్కును నియంత్రణ చేసి ఏ ఏరియా విగ్రహాలను ఏ మార్గాలలో డైవర్ట్ చేయాలో ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలన్నారు. పై సూచనలను మార్గదర్శక సూత్రాలను,అమలుపరిచేటట్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు పోలీస్ అధికారులు అప్రమత్తమై తగు చర్యలు తీసుకోవాలని ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం అత్యవసర సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, జిల్లా అధ్యక్షులు మచ్చ పృథ్వీరాజ్, భారతరత్న అంబెద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూపతి అశోక్, జిల్లా నాయకులు రాజేశ్వరరావు, శ్రీనివాస్, విజయరాజు, సంతోష్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రప్రసాద్ యాదవ్ గారిని ఘనంగా సన్మానం



- పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు.

**వనపర్తి జిల్లా, విశాలజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్ యాదవ్ ను నియమించడం జరిగింది. రాజేంద్రప్రసాద్ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, గ్రామప ంచాయతీ లకు మరిన్ని అధికారాలు, వనరులు అందితే గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని రాజీవ్ గాంధీ గారు విశ్వసించారని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం రాజీవ్ గాంధీ గారి గొప్ప ఆలోచన అని,ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీకి నియమ నిబంధనలతో కష్టపడి పనిచేస్తే పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గుర్తించి గుర్తింపు ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాజేంద్రప్రసాద్ యాదవ్ గారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం అభినందనీయమని ,కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు, పదవులు చేపట్టాలని డాక్టర్ చిన్నారెడ్డి గారు ఆకాంక్షించారు.

రాజేంద్రప్రసాద్ యాదవ్ గారి నాయకత్వంలో రాజీవ్ గాంధీ పంచా యతీ రాజ్ సంఘటన్ ప్రజలకు మరింత చేరువ కావాలని డాక్టర్ చిన్నారెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువు రు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- మంచినీటి పారిశుద్ధ్య సమస్యకు పరిష్కారం లేదు
- కోతులు వీధి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలి
- సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు
- ప్రజా సమస్యలపై కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** డివిజన్లో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటుగా ప్రధాన సమస్యలైన మంచినీటి పారిశుద్ధ్య సమస్యకు పరిష్కారం చూపాలని కోతులు వీధి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు అయిన తర్వాత అభివృద్ధి పరుగులు పెట్టడం లేదని పూర్తిగా కుంటు పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెంలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆరోపించారు. అంతంగత రోడ్లు డ్రైనేజీలు సక్రమంగా లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత సంవత్సరం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు ఇవ్వాలి అని అధికారులకు మొరపెట్టుకుంటే ఆరు నెలల్లో సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్న కిన్నెరసాని నీళ్లు మాత్రం చుట్టం చూపున వస్తున్నాయని ఎద్దేవా చేశారు. అమృత్ భారత్ పథకం కింద ఇంటింటికి మంచినీటి నల్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్న ప్రజలకు అమృత భారతి స్కీం నీళ్లు రావడం లేదని అలాగే గత ప్రభుత్వం ప్రారంభించిన మిషన్ భగీరథ పనులు కూడా పూర్తి కాలేదని ఆరోపించారు. పాలకులు మారుతున్న కొత్తగూడెం పట్టణ ప్రజల మంచినీటి సమస్య పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కూడా మంచినీళ్లు అందించలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మున్సి పాలిటీలోనే కోతులు కుక్కలను పట్టించడానికి బడ్జెట్ కేటాయించామని ప్రకటనలు చేసి వదిలేసారని విమర్శించారు. కోతులు కుక్కల బెడద వలన ప్రజలు బయటికి రావాలంటే భయపడుతున్నారని తెలిపారు. అభివృద్ధి ప్రకటనలు మాటల్లో కాకుండా ఆచరణలో చూపించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

**కార్పొరేషన్ కమిషనర్ సుజాతకి వినతి పత్రం...**

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సుజాతకు సిపిఎం బృందం వినతిపత్రం అందించింది.

స్పందించిన కమిషనర్ పాఠశాలలకు మిషన్ భగీరథ పైప్లైన్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే పాత కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్ నుండి సెవెన్ హిల్స్ వరకు రోడ్డు నిర్మాణానికి కౌన్సిల్ తీర్మానం చేస్తామని హామీ ఇచ్చారు.

వీధి కుక్కలను పట్టించి ప్రజలను కాపాడుతామని హామీ ఇచ్చారు. ఆరు నెలల్లో కిన్నెరసాని మంచినీటి సమస్య పరిష్కారం మిషన్ భగీరథ పైప్లైన్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యురాలు సందకూరి లక్ష్మి నాయకులు కే హెచ్ ప్రసాద్ ఎంఎస్ ప్రకాష్ కొలిపాక వెంకటేశ్వర్లు ధనియాకుల శివ ఎస్.కె సాహెబి బాలకృష్ణ రాములు రఘు నిహారిక భారతమ్మ పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీ ఎంఅండ్ హెచ్ ఓ



**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి గారు దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య సేవలు, రికార్డులు, రిజిస్టర్లు మరియు సంబంధిత ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సమయానికి అందించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డా. రాజా రెడ్డి సూచించారు. అదేవిధంగా సిబ్బంది విధులకు నిర్ణీత సమయానికి హాజరై, పని వేళలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా మరియు పూర్తి వివరాలతో నిర్వహించాలని, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించా రు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. సజిదా, స్థానిక వైద్య అధికారులు కిరణ్ కుమార్, డా. రాకేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి

- ప్రజావాణిలో కలెక్టర్ అధికారులకు సూచన
- గ్రీవెన్స్ లో సమస్యలపై వినతుల వెల్లువ



**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** ప్రజావాణి వినతులకు ఆయా శాఖల అధికారులు సత్వర పరిష్కారం చూపాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఆర్వో పద్మావతి, హౌసింగ్ పీడీ సవయ్ రామ్ తో కలసి స్వీకరించారు. భూ సంబంధిత వివాదాలు రెవెన్యూ అంశాలు సంక్షేమ పథకాల అమలు ఉపాధి పెన్షన్లు గృహాలు మౌలిక వసతులు సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ప్రభుత్వం కల్పించిన ముఖ్యమైన వేదిక అని అన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించాలని సూచించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ పరిష్కార స్థితిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతీ మండల ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలోనే ప్రజలు తమ సమస్యలు వినతులను మండల ఎంపీడీఓ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందే అవకాశం ఉందన్నారు. ప్రజలందరు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజలు తమ వినతులతో పాటు సమస్యకు సంబంధించిన అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి అధి, కారి సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం సహాయనిధి చెక్కును అందజేసిన కడియం కావ్య



- సమస్య తెలిసిన వెంటనే స్పందించిన ఎంపీ డా. కావ్య
- క్యాన్సర్ చికిత్స కోసం సదాల సంతోషికి రూ.2.50 లక్షల ఆర్థిక సాయం
- ఎంపీ చొరవతో మంజూరైన పీఎంఎన్ఆర్ఎఫ్ నిధులు

**హనుమకొండ, విశాలజ్యోతి:** క్యాన్సర్ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్టేషన్ఘన్పూర్ మండలం నామిలిగొండకు చెందిన శ్రీమతి సదాల సంతోషికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2,50,000 ఆర్థిక సహాయాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అందజేశారు. సదాల సంతోషి క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక సహాయం అవసరమన్న విషయం తన దృష్టికి రాగానే ఎంపీ డా. కడియం కావ్య వెంటనే స్పందించి, ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు. ఎంపీ చొరవతో రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వ సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపిన ఎంపీ డా. కడియం కావ్యకు సదాల సంతోషి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# శ్రీశైలం యాదవ్ కు సేవారత్న అవార్డు

- పదేళ్ల ప్రజాసేవకు ప్రతిఫలంగా గుర్తింపు.




**హైదరాబాద్, విశాలజ్యోతి:** "ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలి అవసరమైన వారికి చేతనైన సహాయం చేయాలి" అనే సేవా సంకల్పంతో గత 10 సంవత్సరాలుగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా నిరంతరం ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్‌కు "సేవారత్న అవార్డు" లభించింది. గత దశాబ్ద కాలంగా రక్తదానం, అన్నదానం, పేద విద్యార్థుల విద్యా ఫీజుల చెల్లింపు, ఆసుపత్రుల్లో వైద్య సహాయం, మెడికల్ సహాయం, అనాథాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలకు ఆహార పంపిణీ, నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మానవతా విలువలను చాటుతున్నారు. ఎలాంటి ప్రచారం ఆశించకుండా సేవ చేయడమే లక్ష్యంగా మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించిన శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సమస్త ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం" కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్‌కు "సేవారత్న అవార్డు" ను ప్రదానం చేశారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ మెయిన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వ్యవస్థాపకులు బి. నరేంద్ర యాదవ్ శ్రీశైలం యాదవ్‌ను అభినందించి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ, "ఈ అవార్డును నా వ్యక్తిగత గౌరవంగా కాకుండా గత 10 సంవత్సరాలుగా ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలందిస్తున్న ప్రతి సేవా కార్యకర్తకు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ గుర్తింపు మాకు మరింత బాధ్యతను పెంచింది. భవిష్యత్తులో మరింత మంది జీవితాల్లో వెలుగు నింపేలా సేవా కార్యక్రమాలను కొనసాగిసాం" అని అన్నారు. ప్రజాసేవకు పదేళ్లుగా అంకితమైన శ్రీశైలం యాదవ్‌కు "సేవారత్న" అవార్డు లభించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**వనపర్తి జిల్లా, విశాలజ్యోతి:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి రూ.45,31,100/- రూపాయల విలువైన 150 చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నా రెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రేపటికి సెప్టెంబర్ ఒకటి నాటికి విజయవంతంగా వెయ్యి రోజుల మైలురాయిని చేరుకుంటుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలను పాలనకు కేంద్ర బిందువుగా చేసుకొని సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ వెయ్యి రోజుల పరిపాలన తెలంగాణ ప్రగతిలో కొత్త అధ్యాయన్ని నమోదు చేసుకుంటుందని అన్నారు. ప్రజా ప్రభు త్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి పేద వారికి అందేలా కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పనిచేయాలని కోరారు. వనపర్తి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా మానవతా ధృక్పథంతో అందరికీ సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, సోష ల్ మీడియా కోకో ఆర్డినేటర్ చంద్రశేఖర్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగా ర్జున, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్ , పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్య క్షులు అనిల్, అయ్యవారిపల్లె సర్పంచ్ కురు మన్న, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, సహదేవుడు, మన్యం యాదవ్, రాముడు, హరిబాబు రెడ్డి, ఇమ్రాన్, శ్రీధర్, వెంకటేష్ సాగర్, ఆనంద్ సాగర్, శివ నారాయణ, చెన్నయ్య, వెంకటేష్, నాగన్న గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, నరసింహ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టురాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పాలకుర్తి, విశాలజ్యోతి:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 262 మంది లబ్ధిదారులకు రూ.1,05,54,100 (ఒక కోటి ఐదు లక్షల యాభై నాలుగు వేల వంద రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చికిత్స ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక కుటుంబాలకు ఈ చెక్కులు అందడం ద్వారా ఎంతో ఊరట లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి సహాయం అందేలా తమ కార్యాలయం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు హామీ ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటు అందిందని ఆనందం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారికి హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో వివిధ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రె స్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోజువారీ ప్రొటీన్ అవసరాలను సోయాబీన్స్ తీరుస్తాయా రోజుకు ఎంత తీసుకోవాలి



భారతీయుల ఆహారంలో ప్రోటీన్ లోపం ఒక ముఖ్యమైన పోషకాహార సమస్యగా మారుతోంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆహార సర్వేలు, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5), భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్)కు సంబంధించిన నివేదికల ప్రకారం.. 70 శాతానికి పైగా భారతీయుల్లో ప్రోటీన్ లోపం ఉన్నట్లు, దాదాపు 90 శాతం మందికి తమ రోజువారీ ప్రోటీన్ అవసరం ఎంత అన్నదానిపై స్పష్టమైన అవగాహన లేదని పేర్కొంటు న్నారు. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో, సులభంగా లభించే మొక్కల ఆధారిత ప్రోటీన్ వనరులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రోజువారీ ఆహారంలో అన్నం, గోధుమ పిండి వంటి ధాన్యాలకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. వీటిలో కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉండడంతోపాటు, శరీరానికి అందే ప్రోటీన్ పరిమాణం కూడా పరిమితంగానే ఉంటుంది. అందుకే ప్రోటీన్ అవసరాలను తీర్చుకునేందుకు సోయాబీన్స్ వంటి పోషక విలువలు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది.

### ప్రోటీన్లకు మంచి వనరు..

మొక్కల ఆధారిత ఆహారాల్లో సోయాబీన్స్ ను ప్రోటీన్‌లకు మంచి వనరుగా పరిగణిస్తారు. అయితే పచ్చి సోయాబీన్స్‌ను ఉడికించిన తర్వాత అందులో ఎంత ప్రోటీన్ ఉంటుంది ? ఒక కప్పు ఉడికించిన సోయాబీన్స్ రోజువారీ ప్రోటీన్ అవసరాల్లో ఎంతవరకు తీర్చగలదు అనే విషయాలు చాలామందికి తెలియవు. ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) రూపొందించిన ఇండియన్ ఫుడ్ కంపోజిషన్ టేబుల్స్ (ఐఎఫ్‌సీటీ) 2017 ప్రకారం.. 100 గ్రాముల పచ్చి సోయాబీన్స్‌లో సుమారు 35.58 గ్రాముల నుంచి 37.80 గ్రాముల వరకు ప్రోటీన్ ఉంటుంది. అయితే సోయాబీన్స్‌ను ఉడికించినప్పుడు అవి గణనీయమైన మొత్తంలో నీటిని పీల్చుకుంటాయి. దీంతో వాటి బరువు, పరిమాణం పెరుగుతుంది. సుమారు 170 గ్రాముల బరువుండే ఒక కప్పు ఉడికించిన సోయాబీన్స్‌లో దాదాపు 28 నుంచి 31 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది.

### ఎంత ప్రోటీన్ అవసరం..?

ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ 2020 పోషకాహార మార్గదర్శకాల ప్రకారం.. శరీర బరువులో ప్రతి కిలోగ్రాముకు 0.66 గ్రాముల ప్రోటీన్ అవసరం ఉంటుందని అంచనా. సిఫార్సు చేసిన రోజువారీ పరిమాణం (ఆర్‌డీఏ) ప్రతి కిలోగ్రాము శరీర బరువుకు 0.83 గ్రాములుగా ఉంది. ఉదాహరణకు 60 కిలోల బరువున్న ఒక వ్యక్తికి రోజుకు సుమారు 50 గ్రాముల ప్రోటీన్ అవసరం అవుతుంది. ఈ లెక్కన ఒక కప్పు ఉడికించిన సోయాబీన్స్ తీసుకోవడం ద్వారా రోజువారీ ప్రోటీన్ అవసరాల్లో 55 నుంచి 60 శాతం వరకు పొందవచ్చు. సోయాబీన్స్‌లో శరీరానికి అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అందువల్ల దీనిని పూర్తి స్థాయి ప్రోటీన్ వనరుగా పరిగణిస్తారు. ఇతర పప్పు ధాన్యాలు, ధాన్యాల్లో కొన్ని ముఖ్యమైన అమైనో ఆమ్లాలు తక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, సోయాలో అవన్నీ ఉండటం దీని ప్రత్యేకత. సోయాబీన్స్‌ను వండుకుని తినడం వల్ల వాటిలో సహజంగా ఉండే కొన్ని యాంటీ న్యూట్రిషనల్ ఫ్యాక్టర్ల ప్రభావం కూడా తగ్గుతుంది. పచ్చి సోయాబీన్స్‌లో ట్రిప్సిన్ ఇన్హిబిటర్లు, లెక్టిన్లు, ఫైటేట్లు వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో కొన్ని ఎంజైమ్‌ల పనితీరును ప్రభావితం చేయడంతోపాటు, కొన్ని ఖనిజాల శోషణను అడ్డుకుంటాయి. అయితే సోయాబీన్స్‌ను నానబెట్టి ఉడికించడం లేదా ప్రెజర్ కుకింగ్ చేయడం వంటి వేడి ప్రక్రియల ద్వారా వీటి ప్రభావం గణనీయంగా తగ్గుతుంది. దీంతో ప్రోటీన్ జీర్ణం కావడం, శరీరానికి అమైనో ఆమ్లాలు అందడం మెరుగుపడుతుంది.

### కండరాల ఆరోగ్యానికి..

రోజువారీ ప్రోటీన్ అవసరాలను సోయాబీన్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారాల ద్వారా తీర్చుకోవడం కండరాల ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది. తగినంత ప్రోటీన్లను తీసుకోవడం కండరాల నిర్మాణం, మరమ్మత్తు, శరీర జీవక్రియలకు తోడ్పడుతుంది. సరైన పరిమాణంలో తీసుకున్నప్పుడు సోయా ప్రోటీన్ కూడా కండరాల ప్రోటీన్ సంశ్లేషణకు సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే రోజంతా అవసరమైన ప్రోటీన్ మొత్తాన్ని సోయాబీన్స్ నుంచే పొందాలని నిపుణులు సూచించడం లేదు. సోయాబీన్స్‌లో రాఫినోస్, స్టాకియోస్ వంటి సంక్లిష్ట ఒలిగోశాకరైడ్లు ఉంటాయి. ఇవి పేగుల్లోని బ్యాక్టీరియా ద్వారా పులియడం వల్ల కొంతమందిలో గ్యాస్, కడుపు ఉబ్బరం, జీర్ణ సంబంధిత అసౌకర్యం కలుగుతాయి. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు ఎక్కువ మొత్తంలో తీసుకుంటే ఈ సమస్యలు మరింతగా కనిపించే అవకాశం ఉంటుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో సోయాబీన్స్‌ను సరైన మోతాదులో చేర్చుకోవడం మంచిది.

### ఇతర ఆహారాలు కూడా ముఖ్యమే..

ఒకే ఆహార పదార్థంపై ఆధారపడకుండా సోయాబీన్స్‌తోపాటు అన్నం, మిల్లెట్స్ వంటి ధాన్యాలు, పెరుగు, పనీర్ వంటి పాల ఉత్పత్తులను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు.

# సింగరేణికి మీ సేవలు చిరస్మరణీయం

- ఉద్యోగ విరమణ చేసిన వారికి సన్మానం
- పాల్గొన్న ఉద్యోగులు కార్మిక సంఘాల నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీకి మీరు అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. కొత్తగూడెం ఏరియాలో ఏజీఎం (సివిల్)గా విధులు నిర్వహించిన రామకృష్ణ, జూనియర్ అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్, శారధాలు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వారికి సోమవారం రుద్రంపూర్ ఆంసీఓఏ క్లబ్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గోవిందరావు మాట్లాడుతూ రామకృష్ణ, శ్రీనివాస్ తమ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ నిబద్ధత అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థకు విశేష సేవలు అందించారని అభినందించారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని సింగరేణి సంస్థలో వారు అందించిన సేవలు వారి అనుభవం నిబద్ధత సహచర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని జీఎం పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అధికారులు మాట్లాడుతూ ఏజీఎం(సివిల్) రామకృష్ణ, అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్, శారధ తమ తమ విభాగాల్లో ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందారని తెలిపారు. సంస్థలో వారి సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఈ ముగ్గురిని అధికారులు ఉద్యోగులు కార్మిక సంఘాల ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ పొందుతున్న వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సేవలందించడం తమకు ఎంతో గౌరవప్రదమైన అనుభవమని తమ ఉద్యోగ జీవితంలో సహకరించిన ఉన్నతాధికారులు సహచర ఉద్యోగులు కార్మికులు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గోవిందరావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర రావ్, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, మేనేజర్(ఐటి) శేషశ్రీ, డివైపిఎం హరీష్, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ సాగర్, ఏఐటియూసి ఫిట్ సెక్రెటరీ సౌజన్య, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సహచరు లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోజూ అనేక నిర్ణయాలు తీసుకుంటూ మెదడు మానసికంగా అలసిపోతుంటే ఏం చేయాలి



రోజువారీ జీవితంలో ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు ఎన్నో నిర్ణయాలు తీసుకుంటుంటారు. ఏం తినాలి, ఏం ధరించాలి, ఎప్పుడు ఏ పని చేయాలి, ఎవరికి మెసేజ్ చేయాలి, పనిలో ఏ నిర్ణయం తీసుకోవాలి వంటి చిన్నా పెద్ద ఎంపికలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయి. అయితే ఇలా వరుసగా నిర్ణయాలు తీసుకోవడం వల్ల మెదడుపై మానసిక భారం పెరిగి, కొంతసేపటికి అలసటకు దారితీసే అవకాశం ఉంటుంది. దీనినే డెసిషన్ ఫటీగ్ లేదా నిర్ణయాల వల్ల కలిగే మానసిక అలసటగా పిలుస్తారు. ఇది ఏకాగ్రత, ఆలోచనా సామర్థ్యం, తదుపరి నిర్ణయాలు తీసుకునే విధానాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఒకే రోజులో పదుల సంఖ్యలో నిర్ణయాలు తీసుకోవాల్సి రావడం సాధారణమే. వాటిలో కొన్ని చాలా చిన్నవిగా అనిపించినప్పటికీ, ప్రతి ఎంపికను పరిశీలించడం, వివిధ అవకాశాలను బేరీజు వేయడం, నిర్ణయం సరైనదేనా కాదా అని ఆలోచించడం మెదడుకు మానసిక శ్రమను కలిగిస్తుంది. ముఖ్యంగా అనిశ్చితి ఎక్కువగా ఉన్నప్పుడు, అనేక ఎంపికల మధ్య నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు లేదా తీసుకున్న నిర్ణయానికి బాధ్యత వహించాల్సి వచ్చినప్పుడు ఈ మానసిక భారం మరింత పెరిగే అవకాశం ఉంటుంది. మానసిక అలసటపై జరిగిన పరిశోధనలు ఇది ఏకాగ్రత తగ్గడం, ఆలోచించే వేగం మందగించడం, తప్పులు పెరగడం, నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు వంటి సమస్యలతో సంబంధం కలిగి ఉంటుందని సూచిస్తున్నాయి.

### ఏకాగ్రత తగ్గే అవకాశం..

మానసిక అలసటకు లోనైనప్పుడు దాని ప్రభావం ఏకాగ్రతపై స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యమైన పని పూర్తి చేయడానికి కూర్చున్నప్పటికీ పదేపదే ఫోన్ చూడటం, ఒకే పేరాగ్రాఫ్‌ను మళ్లీ మళ్లీ చదవడం లేదా పని ఎక్కడి నుంచి ప్రారంభించాలో అర్థం కాకపోవడం వంటివి జరుగుతాయి. దీంతో తమ ఏకాగ్రత సామర్థ్యం తగ్గిపోయిందని చాలా మంది భావిస్తారు. అయితే ప్రతిసారీ సమస్య నేరుగా ఏకాగ్రత లోపం కావాల్సిన అవసరం లేదు. రోజంతా వరుసగా ఎన్నో ఎంపికలు చేయడం వల్ల మెదడు ముందుగానే అలసిపోయి ఉంటుంది. దాంతో తర్వాత చేయాల్సిన పనులపై దృష్టి పెట్టడం మరింత కష్టంగా మారుతుంది. అయితే ఎన్ని నిర్ణ యాలు తీసుకున్నామన్నది మాత్రమే ముఖ్యం కాదు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందన్నది కూడా మానసిక అలసటపై ప్రభావం చూపుతుంది.

అనేక ఎంపికల మధ్య ఒక దాన్ని ఎంచుకోవడం, పరిస్థితి స్పష్టంగా లేకపోవడం లేదా నిర్ణయం వల్ల గణనీయమైన పరిణామాలు ఏర్పడే అవకాశం ఉన్నప్పుడు ఎక్కువ మానసిక శ్రమ అవసరం అవుతుంది. ముఖ్యంగా ఉద్యోగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకున్న తర్వాత కూడా వాటి గురించి ఆలోచిస్తూ ఉండటం వల్ల మానసిక అలసట మరుసటి రోజుకూ కొనసాగే అవకాశం ఉంటుంది.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక



## కాంగ్రెస్ పాలనపై పోరుబాటకు తరలిరావాలి
# బీఆర్ఎస్ ఇన్‌చార్జి పిలుపు



**ఖానాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్ చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు . 1000 రోజుల పాలనలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసు కెళ్లేందుకు సెప్టెంబర్ 2న ఖానాపూర్ పట్టణ కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు వివరించారు. . ఈ కార్యక్రమంలో ధర్నాతో పాటు బాకీ కార్డుల పంపిణీ, 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హామీల అమలుపై ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువత, మహిళలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయక్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన చేపడుతున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరశంఖం
# మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరశంఖం పూరించేందుకు సిద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటానికి మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించిందని గుర్తు చేశారు. కానీ ఆ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్‌పై ఉందన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు వాస్తవాలు, నిజాలు అధికారిక గణాంకాలను ఆధారంతో సహా వివరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో, ప్రతి మండలంలో నిరసన కార్యక్రమాలుంటాయని వివరించారు. నాయకులు, కార్యకర్తల సమన్వయం చేసు కొని గ్రామాల వారీగా బాధ్యతలు తీసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన కార్యక్రమాలకు



కృషి చేయాలన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహిళలతో కలిసి గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామం నుంచి మండల స్థాయి వరకు గుర్తించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై విద్యార్థులు, యువతతో చర్చలు నిర్వహించి అవసరమైన చోట ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో రైతులతో సమావేశమై రైతు బంధు. రైతు రుణమాఫీ, సాగునీరు, ఎరువులు, విత్తనాల లభ్యత, కరెంట్ వంటి అంశాలను గుర్తించి ప్రభుత్వ వైఫల్యాలను రైతుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్వాల రైల్వే శతాబ్ది ఉత్సవాలు
# జరుపుకుందాం కిషన్ రెడ్డి వెల్లడి



**గద్వాల :** గద్వాల రైల్వే స్టేషన్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గద్వాల రైల్వేస్టేషన్ పనులు పూర్తి చేసి శతాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకుందామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రూ. 43 కోట్లతో చేపట్టిన గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గద్వాల రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణలో 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ. 43 కోట్లతో గద్వాల రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, రెండు లిఫ్టులు, క్యాంటీన్, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది చివరి నాటికి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గద్వాల ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు

## వెల్దుర్తి పిల్లికొట్టాల డబుల్ రోడ్డు కోసం
# సునీతా లక్ష్మారెడ్డి పాదయాత్ర




**మెదక్ :** మెదక్ జిల్లా వెల్దుర్తి నుంచి పిల్లికొట్టాల (మెదక్) వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. సోమవారం ఉదయం నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి నుంచి పాదయాత్రగా కలెక్టరేట్‌కు బయల్దేరారు. అక్కడ జిల్లా కలెక్టర్‌కు ఆమె వినతిపత్రం అందజేయనున్నారు. తెలంగాణ టూరిజంఈ సందర్భంగా సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెల్దుర్తి--పిల్లికొట్టాల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్డు నిర్మాణాన్ని చేపట్టకుండా ఆ నిధులను రద్దు చేసిందని విమర్శించారు.

ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రహ దారి నిర్మాణం కోసం ప్రజల తరఫున ప్రభు త్వంపై ఒత్తిడి తీసు

# సీడ్ గణేశుడిని పూజించండి ప్రకృతిని కాపాడండి చిరంజీవి పిలుపు

వినాయక చవితి సందర్భంగా పర్యావరణహిత విగ్రహాలను ప్రోత్సహించాలని మెగా స్టార్ చిరంజీవి పిలుపునిచ్చారు. ప్రకృతి సంరక్షణ, పచ్చదనం పెంపు కోసం ఈసారి అందరూ సీడ్ గణేశుడిని పూజించాలని కోరారు. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని చెప్పారు. సీడ్ గణేశుడిని పూజించిన అనంతరం ఇంట్లోనే నిమజ్జనం చేస్తే.. అందులోని విత్తనం మొలకెత్తి మొక్కగా ఎదిగి మనల్ని ఆశీర్వదిస్తుందని అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపొందించిన సీడ్ గణేశా ప్రతిమలను చిరంజీవి ఆదివారం తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రూపకర్త, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ఓ యజ్ఞంలా భావించి ఇప్పటికే కోట్లాది మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహిస్తున్న సంతోష్ కుమార్‌ను అభినందించారు. ఆయన చేస్తున్న కృషికి తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా పండుగ ఉత్సాహంతో పాటు ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు జరిగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని పేర్కొన్నారు.

**ఆశీస్సులతో పాటు ఆరోగ్యాన్ని అందించాలి**

"సీడ్ గణేశుడిని ఆరాధించడం ద్వారా అటు పుణ్యం.. ఇటు పురుషార్థం.. అంటే ప్రకృతిని కాపాడే బాధ్యత దక్కుతుంది" అని చిరంజీవి





అన్నారు. "వినాయక చవితి వచ్చిందంటే ఊరూవాడా వేడుకలే. అయితే ఇటీవల పోటీ పెరిగిపోవడంతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. దీంతో నీళ్లు కలుషితమవుతున్నాయి. పండుగతో అందరికీ ఆరోగ్యం అందాలి. భగవంతుడి ఆశీస్సులు లభించాలి. ఈ నేపథ్యంలో సోదర సమానుడైన సంతోష్ సీడ్ గణేశాను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం" అని చెప్పారు. పూజ అనంతరం సీడ్ గణేశుడిని ఇంట్లోనే నిమజ్జనం చేస్తే దేవుడే మొక్కగా మారి ఆశీర్వదించిన ట్లవుతుందని చిరంజీవి పేర్కొన్నారు. సీడ్ మొక్కగా మారడంతో వినాయకుడిని పూజించినట్లే కాకుండా మొక్కను నాటిన బాధ్యత కూడా పూర్తవుతుందని వివరించారు.

**మొక్కలు నాటడం ఇప్పుడు అవసరం**

కాలుష్యం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటడం కేవలం ఎంపిక కాదని, అది అవసరమని సంతోష్ కుమార్ అభిప్రాయపడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ మానస పుత్రికగా పేర్కొనే హరితహారం స్ఫూర్తితో 2018లో ప్రారంభమైన గ్రీన్ ఇండియా ఛాలెంజ్.. మూడు మొక్కలు నాటాలి, వాటిని మూడేళ్లు పెంచాలి, మరో ముగ్గురిని నామినేట్ చేయాలి అనే ఫార్ములాతో కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 19.6 కోట్ల మొక్కలు నాటినట్లు నిర్వాహకులు వెల్లడించారు. పండుగను కేవలం వేడుకగా కాకుండా పర్యావరణ ఉద్య మంగా మార్చే సీడ్ గణేశా కార్యక్రమాన్ని పౌరులు, హౌసింగ్ సొసైటీలు, ఆలయ కమి టీలు స్వీకరించాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోరుతోంది.

**దేవుడే.. వృక్షమైతే..**

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల చెరువులు, నదులు కలుషితమవుతున్న నేపథ్యంలో సీడ్ గణేశా ఆలోచనకు రూపకల్పన చేశారు. పూర్తిగా సహజమైన మట్టి, కోకోపీట్, కొబ్బరి పొడితో ఈ విగ్రహాలను తయారు చేస్తున్నారు. విగ్రహం లోపల వేప, చింత వంటి దేశీయ వృక్షాల విత్తనాలను ఉంచుతున్నారు.

నవరాత్రుల పూజల అనంతరం భక్తులు ఈ విగ్రహాన్ని కుండలో లేదా పెరట్లోని మట్టిలో ఉంచి నీళ్లు పోస్తే సరిపోతుంది. విగ్రహం క్రమంగా కరిగిపోయి.. అందులోని విత్తనాలు మొలకెత్తి మొక్కగా ఎదుగుతాయి. ఇలా దేవుడి ప్రతిమ మొక్కగా మారి ఇంట్లోనే పచ్చదనాన్ని పెంచేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. కరోనా సమయంలో మొదలైన సీడ్ గణేశాసీడ్ గణేశా కార్యక్రమం 2020లో కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రారంభమైంది. అప్పటి అటవీశాఖ మంత్రి ఎ. ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలినాళ్లలో ఏటా సుమారు 1.5 లక్షల విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. 2023లో కూకట్‌పల్లి నెక్సస్ మాల్‌లో చైల్డ్ ఆర్టిస్ట్ ధ్రువన్ ఆధ్వర్యంలో పిల్లల్లో పర్యావరణ అవగాహన కల్పించారు. 2025లో స్వర్ణగిరి ఆలయంలో నటుడు నారా రోహిత్ సమక్షంలో ఏకంగా 5 లక్షల సీడ్ గణేశా విగ్రహాల పంపిణీ లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు. తాజాగా 2026 సీజన్ కోసం మెగాస్టార్ చిరంజీవి సీడ్ గణేశా ప్రతిమలను కానుంది.

## తెలంగాణలో తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను
# అమలు చేస్తున్నాం కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకితభావంతో తాము పనిచేస్తున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. మహబూబ్‌నగర్‌ను రైల్వేహాబ్‌గా మారుస్తున్నామని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తావించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు.

**తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను అభివృద్ధిచేస్తున్నాం..**

తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు. 2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. కానీ నేడు మోదీ హయాంలో పరిస్థితి మారిందని తెలిపారు. ప్రయాణికులు భాగస్వాములైతే స్వచ్ఛ స్టేషన్లు సాధ్యమవుతాయని వివరించారు. రైల్వేస్టేషన్లు ఏయిర్‌పోర్టు స్థాయిలో ఉండాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ



లక్ష్యమని ఉద్ఘాటించారు.

**తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్లు..**

2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో రూ. 886 కోట్ల రైల్వేబడ్జెట్ ఉంటే 2026-27 బడ్జెట్‌లో తెలంగాణకే రూ. 5454 కోట్లను కేంద్రం కేటాయించిందని కిషన్‌రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో రైల్వే రంగం నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రవేశపెడితే.. తెలంగాణకు మూడు ఇచ్చామని.. ఇది రైల్వేరంగంలో సువర్ణాధ్యాయమని నొక్కి చెప్పారు. రూ. 5 లక్షల కోట్లతో బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరగకుండా దేశంలోనే తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్ ప్రముఖ
## యూనివర్సిటీలతో తెలంగాణ సర్కార్ చర్చలు

**హైదరాబాద్:** హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. హైదరాబాద్‌లో త్వరలో యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. భారత్ ఫ్యూచర్ సిటీలో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటుపై నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ పరిశీలించనుంది. ప్రభుత్వ, కార్పొరేట్ ఉన్నతాధికారుల కోసం హైదరాబాద్‌లో షార్ట్‌టర్మ్ కోర్సులు నిర్వహించేందుకు హార్వర్డ్ యూనివర్సిటీ ఆసక్తి చూపుతోంది. తెలంగాణలో ఇండస్ట్రీకి అనుగుణంగా భవిష్యత్తు విద్యా విధానాలను వర్జీనియా టెక్ తీసుకురానుంది. హైదరాబాద్‌లో కోర్సులు, ఆఫ్‌షోర్ క్లాస్‌రూమ్‌లపై ఎల్ఎస్ఈ, ఎస్ఓఏఎస్ పరిశీలించనుంది. రాష్ట్రంలో షేర్డ్ రీసెర్చ్ సెంటర్లు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఆసక్తి చూపిస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీల నిపుణులైన అధ్యాపకులతో హైదరాబాద్‌లో ప్రత్యేక ఉన్నత విద్యా కోర్సులు ఏర్పాటు చేయనుంది. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, ఎంఐటీ, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్‌తో తెలంగాణ ప్రతినిధులు కీలక చర్చలు జరుపుతున్నారు. డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో త్వరలో షార్ట్‌టర్మ్, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించనుంది.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల తెలంగాణ లక్ష్యానికి ప్రపంచ స్థాయి విద్యాసంస్థల భాగస్వామ్యం ఉపయోగపడనుంది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో జరిగే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో గ్లోబల్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక ట్రాక్ ఏర్పాటు చేయనుంది. యువతకు ప్రపంచ స్థాయి విద్య, నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతు న్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మాజీ ఓఎస్డీ సుమంత్ పిటిషన్‌పై వాదనలు
# విచారణ రేపటికి వాయిదా

**హైదరాబాద్:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ పిటిషన్‌పై రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. సుమంత్ తరుపున సీనియర్ న్యాయవాది వంశీధర్ రెడ్డి న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ కేసు పూర్తిగా రాజకీయ కుట్రలో భాగంగా పెట్టినదని చెప్పుకొచ్చారు. సుమంత్‌పై ఫిర్యాదు చేసిన హరికృష్ణ అనే వ్యక్తిపైనే 5 ఫిర్యాదులు ఉన్నాయని ప్రస్తావించారు. హరికృష్ణకు పలువురి పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేయడం అలవాటని సుమంత్ తరఫు న్యాయవాది వంశీధర్ రెడ్డి ఆరోపించారు. అందుకే హరికృష్ణపై ఈ కేసుతో సంబంధం లేని వారు వివిధ చోట్ల 5 ఫిర్యాదులు చేశారని తెలిపారు. ఈ కేసులో హత్యాయత్నం బీఎన్ఎస్ నంబర్- 109 సెక్షన్ ఎలా వర్తిస్తుంది. అని అడిగారు. రాష్ట్రంలో ఇప్పుడు మంత్రి కొండా సురేఖ వ్యవహారం నడుస్తోండటంతో కావాలనే సుమంత్‌పై ఈ కేసును కొంతమంది పెట్టించారని ఆరోపించారు. ఈ ఘటన జరిగిన 22 రోజుల తర్వాత పోలీసులను సుమంత్ ఆశ్రయించాడని సుమంత్ తరఫు న్యాయవాది వంశీధర్ రెడ్డి చెప్పారు.

**సుమంత్ పిటీషన్‌పై విచారణ రేపటికి వాయిదా**

అయితే, కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ పిటీషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు రేపటికి (మంగళవారానికి) వాయిదా వేసింది. జూబ్లీహిల్స్ పీఎస్‌లో సుమంత్‌పై నమోదైన కేసును కొట్టివేయాలంటూ పిటీషన్ దాఖలైన విషయం తెలిసిందే. రాజకీయ




కారణాలతో తప్పుడు ఫిర్యాదు చేశారని సుమంత్ తరపు న్యాయవాది వంశీధర్ రెడ్డి తెలిపారు. ఈ కేసు దర్యాప్తునకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని సుమంత్ న్యాయవాది చెప్పారు. ఫిర్యాదు మేరకే ఈ కేసు నమోదు చేశామని ఏసీపీ జితేందర్ రావు పేర్కొన్నారు.

**సుమంత్‌పై మొదట కేస్ నమోదు చేయలేదు: పప్పు నాగేశ్వర్‌రావు**

ఈ కేసులో బాధితుడు హరికృష్ణ తరపున పప్పు నాగేశ్వర్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో సుమంత్‌పై మొదట పోలీసులు కేసు నమోదు చేయలేదని అన్నారు. సుమంత్ బ్యాక్ గ్రౌండ్ చూసి జూబ్లీహిల్స్ పోలీసులు మొదట కేసు నమోదు చేయలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో ఓ ఇన్‌స్పెక్టర్ కూడా సస్పెండ్ అయ్యారని ప్రస్తావించారు. బాధితుడి చేతులు, కాళ్లపై రాడ్లతో సుమంత్ దాడి చేశాడని పప్పు నాగేశ్వర్‌రావు ఆరోపించారు. బాధితుడి నివాసం మేడిపల్లిలో ఉండటంతో అక్కడ ఫిర్యాదు చేశాడని పప్పు నాగేశ్వర్‌రావు అన్నారు. అక్కడ జీరో ఫీ×= నమోదు చేసి మళ్లీ జూబ్లీహిల్స్‌కు బదిలీ చేశారని తెలిపారు.

# బీజేపీ ఆఫీస్‌పై దాడి కాంగ్రెస్‌పై బండి సంజయ్ ధ్వజం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా అని ధ్వజమెత్తారు

**కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులుపనిచేస్తున్నారా.**

కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ



రాష్ట్ర కార్యాలయానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.